క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



గుడివాడరూరల్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆ రోడ్డులో చలి వేంద్రాన్ని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యల వర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సం దర్భంగా శ్రీరామనవమిని పురస్కరించుకుని ప్రజలకు పానకాన్ని అందజేశారు. కార్యక్రమం లో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలా రపు రంగప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ఠ

మండవల్లి: స్థానిక పల్లపు బజార్‌లోని కోదండ రామాలయంలో బ్రహ్మశ్రీ చాగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వీరవల్లి శివయ్య, గురజకోట గణేష్, వీరవల్లి మాసియ్య, అర్జనపూడి బస వయ్య, పోలిమెట్ల సుబ్బారావు పర్యవేక్షణలో ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం స్వామి వారి దివ్య కల్యాణం జరిపి అన్నసమారాధన చేశారు. 06ఈఆర్‌383 – మండవల్లి పల్లపు బజార్‌లోని కోదండరామాలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠ

ఆకట్టుకున్న మురళీ కోలాటం



మండవల్లి: స్థానిక వెలమపేటలో గురువు వీరా స్వామి ఆధ్వర్యంలో వెలమపేట రామాలయం వద్ద శనివారం రాత్రి ప్రదర్శించిన కోలాటం చూపరులను విశేషంగా అలరించింది. చిన్నా రులు కోలాటం నేర్చుకుని ప్రదర్శించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. వెలమపేట యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

కొవ్వాడలంకలో బోల్తా కొట్టిన కారు

మండవల్లి: మండలంలోని కొవ్వాడలంక గ్రామ సమీపంలో ఆదివారం ఓ కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. కైకలూరు-ఏలూరు ఆర్అండ్‌బీ రహదారి పక్కన కొవ్వాడలంక వద్ద కారు బోల్తా పడటాన్ని గమనించిన స్థానికులు కారులో ఉన్న బాధితులను బయటకు తీశారు. ఈ ప్రమాదం లో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయలై నట్లు స్థానికులు తెలిపారు.

ప్రమాదకరంగా మారిన రహదారి



గూడపాడు(మొవ్వ): మొవ్వ మండలం గూడ పాడులో మూడు రోజులుగా సాగిన మట్టి తవ్వ కాలకు శనివారం కురిసిన భారీ వర్షానికి రోడ్డు ప్రమాద కరంగా మారింది. గ్రామంలోని పొలం నుంచి ఒక యజమాని ఇంట్లోకి ఓ పొక్లె యిన్, మూడు ట్రాక్టర్ల సాయంతో మట్టిని తర లించడంతో రోడ్డు దెబ్బతింది. దీనికి తోడు భారీ వర్షానికి రోడ్డు జారుడు బండలా మారటంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామస్తులే వరి గడ్డిని రోడ్డు పై పరుమని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



కైకలూరు: పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిలో చిక్కుముడిని విప్పి ప్రజలకు జరిగిన విష యాన్ని పోలీసులు తెలియజేయాలని ఆది వారం పలు క్రైస్తవ సంఘాలు కైకలూరులో శాం తి ర్యాలీ చేశాయి. ఆటపాక సీబీసీఎన్‌సీ చర్చి నుంచి కైకలూరు వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ చేశారు. పోలీసులు మౌనం వీడి కేసు వివ రాలు వెల్లడించాలని పలువురు పాస్టర్లు కోరారు. కార్యక్రమంలో కై కలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, పాస్టర్లు అర్జా యోహాను, జాషువా జ్యోతి, అబ్రహం, జార్జి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ ఏర్పాట్ల పరిశీలన



మండవల్లి: మండవల్లి హిందూ శ్మశానం రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ ఏర్పాట్లను సర్పంచ్ మెండా యూన్సీ సురేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. పనులను నాణ్యం గా, వేగంగా చేయాలని సూచించారు. కార్యక్ర మంలో వార్డు సభ్యులు ఆగొల్లు సత్యనా రాయణ, అడపా జాన్‌బాబు, పసుపులేటి నాం చారయ్య పాల్గొన్నారు.

పల్లెల్లో దాహం దాహం..

- కొల్లేరు గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితం
- డ్రెయిన్లను తలపిస్తున్న పంట కాల్వలు

కైకలూరు: కైకలూరు నియోజకవర్గంలో తాగునీటి కష్టాలు తాండవిస్తున్నాయి. గ్రామ తాగునీటి చెరు వుల్లో నీరు అడుగంటింది. ఏరుదాటితేనే నీరు లభించని గ్రామాలు కూడా ఉన్నాయి. ఇదే అవకా శంగా కొందరు నీటి వ్యాపారాన్ని జోరుగా సాగి స్తున్నారు. మరోపక్క పంట కాల్వలు డ్రెయిన్లను తలపిస్తున్నాయి. చెత్త చెదారంతో డంపింగ్ యార్డులుగా మారాయి. పెరిగిన జనాభాకు తగ్గ ట్టుగా చెరువుల విస్తీర్ణం పెరగడం లేదు. పంట కాల్వల్లో నీటి విడుదల కోసం ఆయా గ్రామాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. కొల్లేరు గ్రామాల్లో ఆక్వా చెరువుల కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి.

119 గ్రామ తాగునీటి చెరువులు

నియోజకవర్గంలో కైకలూరు, కలిదిండి, మండవ ల్లి, ముదినేపల్లి మండలాల్లో కలిపి మొత్తం 110 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడానికి నాలుగు మండలాల్లో కలిపి 119 గ్రామ తాగునీటి చెరువులు అందుబా టులో ఉన్నాయి. ప్రధానంగా గుడ్లవల్లేరు లాకుల నుంచి పోల్‌రాజ్, క్యాంప్‌బెల్ కాల్వల ద్వారా వచ్చే నీటిని చెరువుల్లోకి నింపుతారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి వచ్చే సాగు, తాగునీరు కైకలూ రుకు పూర్తిస్థాయిలో వచ్చిన దాఖలాలు అతి తక్కువ. ఈ ఏడాది తీవ్ర ఎండలు ఉంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే రోజుల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి రానుందని గ్రామల ప్రజలు ఆందోళన చెందుతు న్నారు.



నీరు లేక అడుగంటిన మండవల్లి మండలంలోని అయ్యవారి రుద్రవరం పంచాయతీ చెరువు

అడుగంటిన చెరువులు

నియోజకవర్గంలో దాదాపు అన్ని చెరువుల్లో నీరు అడుగంటింది. కొన్ని చెరువులు 10 రోజులు మిం చి నీటిని సరఫరా చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రోజ విడిచి రోజు కుళాయిల ద్వారా నీరు అందిస్తున్నారు. కైకలూరు మండలంలో ఆటపాక, గోనెపాడు, భుజబలప ట్నం, పల్లెవాడ, రామవరం, శీతనపల్లి, వేమవర ప్పాడు గ్రామాలు, కలిదిండి మండలంలో కలిదిం డి, కొండంగి, కోరుకొల్లు, పెదలంక, చినతాడి నాడ, మట్టగుంట, మండవల్లి మండలం సుబ్బా రాయుడిపేట, అయ్యవారిరుద్రవరం, మూల పేట, నాగభూషణపురం గ్రామాలు, ముదినేపల్లి మండలంలో పలు గ్రామాల చెరువుల్లో నీరు అడు గంటింది.

జోరుగా తాగునీటి విక్రయాలు



కైకలూరు పట్టణంలో చెత్తతో నిండిన పోల్‌రాజ్ కాల్వ

పంచాయతీ కుళాయిల నుంచి సరఫరా చేసే నీరు శుద్ధి చేయకపోవడంతో అనేక గ్రామాల్లో ప్రజలు వాటర్ ప్లాంట్లపై ఆధారపడి కొనుగోలు చేస్తున్నారు. స్థానిక అవసరాలను బట్టి క్యాన్ రూ.20 నుంచి రూ.35కి విక్రయిస్తున్నారు. అనేక వాటర్ ప్లాంట్లలో నిబంధనలు పాటించడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నీటి గుణాల పరీక్షలను విధిగా ఎవరూ చేయించడం లేదు. సం బంధిత అధికారులు సైతం నీటి ప్లాంట్లపై దృష్టి సారించడం లేదు. నీటి వ్యాపారానికి డిమాండ్ పెరగడంతో ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు నీటిని విక్రయిస్తున్నారు. కైకలూరు మం డలం రాజుల కొట్టాడ, పల్లెపాలెంలో కొందరు ఇప్పటికీ ఉప్పుటేరు దాటి పడవలపై నీటిని తెచ్చుకుంటున్నారు. కైకలూరు మండల శివారు సోమేశ్వరం ప్రజలు ఆకివీడు నుంచి తాగునీరు కొంటున్నారు.

15న తాగునీరు విడుదల



గుడ్లవల్లేరు లాకుల నుంచి ఈ నెల 15న తాగునీటిని విడుదల చేస్తాం. ఇటీవల పోల్‌రాజ్ కాల్వల్లో కొంత నీరు కనిపించింది. గుడ్లవ ల్లేరు లాకుల వద్ద లీకేజీ నీరు కొంత వచ్చింది. నీటి విడుదల చేయగానే తాగునీటి చెరువులను అందరూ నింపుకోవాలి. పంట కాల్వల్లో పెరిగిపోయిన డెక్క, చెత్త తొలగింపు పనులను చేస్తున్నారు.

– శిరీషా, ఇరిగేషన్ డీఈ, కైకలూరు

శివారు గ్రామాలకు నీరు సరఫరా చేయండి

ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదల చేసే నీరు శివారు నియోజకవర్గమైన కై కలూరుకు పూర్తి స్థాయిలో చేరడం లేదు. ఇప్పటికే అనేక గ్రామాల్లో తాగునీటి చెరువులు అడుగంటు తున్నాయి. ప్రజలు నీటిని ప్రతిరోజు కొనుగోలు చేస్తున్నారు. పంచాయతీ కుళాయిల నీరు అనేక చోట్ల ఎవరూ తాగడం లేదు. పంట కాల్వలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆధునికీకరించాలి.

– షేక్ చాన్‌బాషా, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యుడు, కలిదిండి

సుబ్బారాయుడిని దర్శించుకున్న భక్తులు



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరా యపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆది వారం భక్తులు పోటెత్తారు. సదూర ప్రాంతాల నుంచి భారీసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నప్రసాదాన్ని అందించారు. ఏర్పాట్లను ఆలయ సహాయ కమిషనర్ ఆర్. గంగాశ్రీదేవి పర్యవేక్షించారు.

ఉచిత వైద్యశిబిరం



గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఆది వారం ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. రోగులకు గుడివాడకు చెందిన వైద్యురాలు గవిర్నేని రజిని వైద్య పరీక్షలు చేశారు. దాతలు నర్రా గంగాధరరావు(వెస్టిండీ స్), కొసరాజు బాపయ్యచౌదరి, వల్లభనేని రామకృష్ణ ఆర్థిక సాయంతో నిర్వహించిన ఈ శిబిరంలో 175మందికి పరీక్షలు నిర్వహించి నట్లు లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ తెలిపారు.

కనులపండువగా సీతారాముల కల్యాణం



ఆటపాక రామాలయంలో పూజలు చేస్తున్న డీఎన్నార్



సింగరాయపాలెం కోదండరామాలయంలో కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు



నందివాడలోని కోదండ రామాలయం వద్ద అన్నసమారాధన

పమిడిముక్కల: మండలంలోని పలు ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామాలయాలు, అభయాంజనేయస్వామి ఆల యాల్లో చలువ పందిళ్ల వేసి ప్రత్యేక అలంకరణలు చేశారు. కనులపండువగా సీతారాముల కల్యాణం జరిపారు. వీరంకిలాకు ఎన్టీఆర్ కాలనీ, మేడూరు శివారు జువ్వలపాలెం, మంటాడ, కపిలేశ్వరపురం, మేడూరు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించి, పానకం పంపిణీ చేశారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: శ్రీరామనవమి వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. తోట్లవ ల్లూరు వాసవీ ఆలయం, తూర్పు గౌడ రామాల యం, పడమర యాదవ రామాలయం, పడమర గౌడ రామాలయం, పడమర యాదవ రామాల యం, కాపుల రామాలయం, రజకపేట రామాల యం, ఎస్సీ వాడ రామాలయాల వద్ద సీతా రాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆయా ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షిం చారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మండలంలో శ్రీరామనవమి వేడుక లను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుడ్లవ ల్లేరు, సింగలూరు, కౌతవరం, వడ్లమన్నాడు, డోకిపర్రులో స్వామివార్ల కల్యాణంతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలను భక్తులకు నిర్వహిం చారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారామ కల్యాణాలు ఆదివారం వైభవంగా నిర్వ హించారు. స్థానిక కోదండ రామాలయం, వెలమపేట రామాలయం, స్టేషన్‌రోడ్‌లోని రామా లయం, రైల్వేగేట్ వద్ద రామాలయం, హైస్కూల్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, సెంట ర్‌లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారామ కల్యాణం ఘనంగా చేశబూరు. కోదండ రామాల యంలో కొల్లా కృష్ణ దంపతులు పీటలమీద కూర్చుని పూజలు చేశారు. పల్లపు బజార్, స్టేషన్ రోడ్ రామాలయాల్లో అన్న సమారాధన నిర్వహిం చారు. మాజీ సర్పంచ్ గుడివాడ చిట్టిబాబు, గుడి వాడ బాలాజీ, బండారు వెంకయ్య, నల్లమోతు వేణుగోపాలరావు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: శ్రీరామనవమి సందర్భంగా స్థానిక విష్ణా లయంలో సీతారాముల కల్యాణోత్సవం శ్రీ వేణు గోపాల చెక్క భజన సమాజం ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించారు. స్థానిక తోటలోని రామాల యంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. మండలంలోని జమీద గ్గుమిల్లిలోని సీతారామాంజనేయస్వామి ఆలయం లో స్వామి కల్యాణం కనులపండువగా నిర్వహిం చారు. భక్తులు రావూరి పరుసు రామయ్య దంప తులు పీటలపై కూర్చుని కల్యాణ మహోత్సవం చేశారు.



పామర్రులో నిర్వహించిన నవమి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా

పానకం పంపిణీ

గుడివాడరూరల్: స్థానిక బంటుమిల్లిరోడ్‌లోని భీమే శ్వరాలయం ఎదురుగా శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ షాపు వద్ద ది.గుడివాడ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుక లను పురస్కరించుకుని ఆదివారం ప్రజలు, పాద చారులకు పానకం పంపిణీ చేశారు. గుడివాడ టూటౌన్ సీఐ చిన్ని నాగప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పానకం పంపిణీని ప్రారంభించారు. షాపు యజమాని పల్లపోతు వెంకట నాగబాబు సహకా రంతో పానకం అందజేశారు.

మోటూరులో..

గుడివాడరూరల్: మండలంలోని మోటూరులో వేం చేసియున్న శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం నిత్యహోమం, వివిధ పూజా కార్యక్రమాల అనంతరం కళ్యాణాన్ని నిర్వహిం చారు. భద్రాచలంలో స్వామి కల్యాణం ముగిసిన అనంతరం ఇక్కడ జరిగే తిరు కల్యాణమహో త్సవాన్ని ఆలయ వంశపారంపర్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డం గుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరులు రామకృష్ణ, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



సింగలూరులో భక్తులకు దర్శనమిచ్చిన సీతారాములు

గుడివాడలో..

గుడివాడరూరల్: శ్రీరామనవమిని పురస్కరిం చుకుని ఆదివారం పట్టణంలో పలు ఆలయాల్లో చలువ పందిళ్ల ఏర్పాటు చేసి కల్యాణాలను నిర్వ హించి పానకాలను పంపిణీ చేశారు. స్థానిక బేత వోలు ఇందిరానగర్ కాలనీలో శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర గిడ్డం గుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు రామకృష్ణ, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, కూటమి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రాజులపాటి బాబ్జీ, కొడాలి రాజా, కొమ్మురు శ్రీను, రాంబాబు, జి.రాము, శంకర్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురంలోని కోదండరామ మందిరంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆదివారం ఘనం గా నిర్వహించారు.



గుడివాడలో పానకం పంపిణీ చేస్తున్న సీఐ నాగప్రసాద్



గుడివాడలో పూజలు నిర్వహించిన రావి, యలవర్తి

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. సింగరాయపాలెం బావాజీ మఠంలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో సీతారామ కల్యాణ వేడుకలు నిర్వహించారు. కల్యాణానికి ముందు సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహా లను హనుమంతు వాహనంపై ఉంచి గ్రామో త్సవం చేశారు. అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన బంజారాలు 'భోగ్' ఉత్సవం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఆసూరి రంగనాథాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ తంతు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి పీవై నాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కైకలూరులో..

కైకలూరు: మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆటపాక తూర్పువైపు కోదండ రామాలయంలో జరిగిన కల్యాణ వేడుకల్లో వైఎ స్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఈ సం దర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి ఆశీర్వచనాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ మం డల శాఖ అధ్యక్షుడు సింగంశెట్టి రాము, పంజా రామారావు, తమ్మిశెట్టి కొండా, పంజా నాగు పాల్గొ న్నారు. కైకలూరులోని కాపుల వీధి కోదండరామాల యంలో సీతారాముల స్వామివార్లను డీఎన్నార్ దర్శించుకున్నారు. సమయం అంజి, మంగినేని ప్రసాద్, రఘు, పిచుకుల రాము, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు. అపరభద్రాద్రిగా పేరొందిన తాడి నాడ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతా రాముల కల్యాణోత్సవాలు వైభవంగా చేశారు.



వీరంకిలాకు ఎన్టీఆర్ కాలనీలో సీతారాముల కల్యాణం

వైభవంగా రాములోరి కల్యాణం



కైకలూరు: సీతారాముల కల్యాణం పలు గ్రామాల్లో ఆదివారం వైభవంగా నిర్వహిం చారు. కై కలూరు డాక్టర్ అప్పారావు వీధిలో ముఠావర్కర్ల ఆధ్వర్యంలో, రైల్వే స్టేషన వద్ద, వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం, ఏలూరు రోడ్ ఆంజనేయ స్వామి గుడి వద్ద, వెలంపేట ఇలా అనేక ప్రాంతాల్లో శ్రీ రామన వమిని ఘనంగా నిర్వహించారు.

నందివాడలో..

నందివాడ : శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీ కోదండ రామాలయం వద్ద సీతారాములవారి కల్యాణోత్సవంలో ఆదివారం నూతన వధూవ రులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండ లంలో లక్ష్మీ నరసింహపురం, పోలుకొండ, కుద రవల్లిలో అన్న సమారాధన నిర్వహించారు.



తోట్లవల్లూరులో సీతారాముల కల్యాణం

పెద్దింట్లమ్మకు పూజలు

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మను భక్తులు ఆది వారం పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. సమీప జిల్లాల నుంచి అమ్మవారికి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా ఈఓ కూచిపూడి శ్రీనివాసు మాట్లాడుతూ ప్రత్యేక, అంతరాలయ దర్శనాలు, పెద్ద, చిన్న తీర్థాలు, కేశఖండన, లడ్డూ ప్రసాదం, గదుల అద్దెలు, అమ్మవారి ప్రతిమల అమ్మకం, వాహన పూజలు కలిపి మొత్తం ఒక్క రోజు రూ.16,920 ఆదాయం వచ్చిందని తెలిపారు.



50 శాతం రాయితీతో పన్నులు చెల్లించండి

మచిలీపట్నంటౌన్: నగర పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను ఈ నెలాఖరు వరకూ 50 శాతం రాయితీతో చెల్లించవచ్చునని కమిషనర్ బాపిరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి పన్నుల చెల్లింపు ఆన్‌లైన్ సేవలు నిలిచి పోవటంతో పన్నులు కట్టించుకోలేకపోయామ న్నారు. ఈ నెల 7వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ నగరపాల కసంస్థ కార్యాలయంలోని కౌంటర్ వద్ద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు చెల్లించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అలరించిన చిన్నారుల నృత్యం



మచిలీపట్నంటౌన్: శ్రీరామనవమి సందర్భంగా మూడేళ్ల వయసున్న చిన్నా రులు చేసిన నృత్య ప్రదర్శన అమితంగా ఆకట్టుకుంది. నగరంలోని రాజుపేట చెక్కల మేడ సమీపాన ఉన్న శ్రీ కోదండయ రామాలయం వద్ద సీతారాముల కళ్యాణ ఘట్టం ముగిసిన తర్వాత సీతారామ చరితం.. అంటూ సాగే శ్రీరామ రాజ్యం చిత్ర గీతానికి చిన్నారులు లయ బద్ధంగా నృత్యం చేయటంతో భక్తులు భక్తి పారవశ్యంతో ఉప్పొంగిపోయారు. రాజుపేటకు చెందిన వడ్డి నవీష, వడ్డి నవీష్న, చలమలశెట్టి అక్షర చేసిన నృత్యం ఆకట్టుకుంది.